క్లుప్తంగా

గ్రామాల్లో ప్రచారం



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు విశ్వనాథ్‌రెడ్డి

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం, పులకూర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మెట్టు గోవిందరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ తరపున మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఆదివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, స్థానిక సర్పంచు ఓబుళాపురం మల్లికార్జున, బీసీసెల్ మండల అధ్యక్షులు పులకూర్తి చంద్ర, సర్పంచులు సుదర్శనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కల్యం నాగరాజు, బొమ్మన్న, శివరామిరెడ్డి, పరమేశ్, మల్లికార్జున, ఎంపీటీసీలు తిప్పేస్వామి, కల్యం సురేష్, ఎర్రిస్వామి, శివలింగప్ప, ముక్కన్న, నాయకులు మురడి పద్మనాభరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, సందీప్‌పాటిల్, తొండ వెంకటేశులు, సింగాడి మంజు, తిప్పేస్వామి, హనుమంతరెడ్డి, జంబన్న, రాఘవరెడ్డి, పాటిల్ విజయగౌడ, తిప్పేస్వామి పాల్గొన్నారు.

ఛాయాపురం రంగన్న వర్ధంతి



రంగన్న చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ: కమ్యూనిస్టు నాయకుడు తమ్మినేని ఛాయాపురం రంగన్న వర్ధంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవన్ సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, కామ్రేడ్ రంగన్న తనయుడు తమ్మినేని రాజశేఖర్, డాక్టర్ రాకెట్ల ఎర్రిస్వామి, రామాంజనేయులు, నాయకులు మల్లికార్జున, మనోహర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పాటిల్ నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

400 మందికి రంజాన్ కిట్లు పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ ఖాజీ సైఫుల్లా, మున్సిపల్ కమిషనర్ కిశోర్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మక్కా మసీదు వద్ద దాతల సహకారంతో మక్కా మసీదు యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 400 మంది పేద కుటుంబాలకు 10 రకాల పండుగ సరుకుల కిట్లు ఆదివారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, మున్సిపల్ కమిషనర్ కిశోర్, మక్కా మసీదు ముతవల్లి ఖలీల్‌సాబ్ మాట్లాడుతూ పేదల ఇళ్లలో కూడా రంజాన్ పండుగ వాతావరణం కల్పించేలా సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, మౌలానా ఏజాజ్ ముస్తఫా, రిటైర్డ్ లెక్చరర్ అయూబ్‌ఖాన్, మసీదు కార్యదర్శి యూనస్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్, న్యాయవాది వాహబ్, మక్కా మసీదు యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్, గౌరవ సలహాదారుడు కొలిమి సలామ్, యువ సేవకులు షమీర్, సొహెల్, జుబేర్, అశ్వాక్, యాసిన్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల తనిఖీ



ఓబుళాపురం చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

రాయదుర్గం/ బొమ్మనహాళ్: కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో నిఘాను మరింత పటిష్టం చేశామని కళ్యాణదుర్గం డీఎస్పీ బీ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం డి హీరేహాళ్ మండలంలోని బళ్లారి – బెంగళూరు అంతర్జాతీయ రహదారి ఆనుకొని ఓబుళాపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును, **బొమ్మనహాళ్** మండల పరిధిలోని చెక్ పోస్టులను డీఎస్పీ శ్రీనివాసులు తనిఖీ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు.అంతరాష్ట్రాల నుంచి మన వైపు వచ్చే ప్రతి వాహనాన్నీ తప్పకుండా తనిఖీ చేపట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ మద్యం, నగదు రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రలోకి వచ్చే ప్రతి వాహనాన్నీ పరిశీలించామన్నారు. ఆధారాలేకుండా రూ.50 వేలకు పైగా నగదు పట్టుబడితే సీజ్ చేయాలన్నారు. ఏమాత్రం పొరపాటు చేసినా చర్యలు చేపట్టాల్సి వస్తోందన్నారు.

‘దుర్గం’లో రెట్టింపు ఉత్సాహం

- సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిన ఉమా మహేశ్వరనాయుడు
- ఈ సారి కూడా కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఖాయం



సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలోకి చేరిన టీడీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య (ఫైల్)

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. త్వరలో జరగబోవు సార్వత్రి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేస్తామని పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నారు. ఈ సారి కూడా ప్రతిపక్షాలకు ఇక్కడ అవకాశం లేదంటూ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గం టీడీపీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం ఉరకలెత్తుతోంది.

ప్రతిపక్షాలకు గుబులు..

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే టికెట్‌ను టీడీపీ అధిష్టానం కాంట్రాక్టర్, ఎస్ఆర్‌సీ అధినేత అమిలినేని సురేంద్రబాబుకు కేటాయించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి రగిలిపోయింది. అప్పటి వరకు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, పార్టీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర నాయుడు ఒక్కసారిగా ఇద్దరూ ఒక్కటై తమలో టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటామని అధిష్టానానికి సంకేతాలిచ్చారు. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకోని చంద్రబాబు.. అమిలినేనికి టికెట్ కట్టబెట్టారు. ఈ క్రమంలో తనకు టీడీపీలో విలువలేదని గ్రహించిన ఉమా .. వైఎస్సార్‌సీపీ అధినేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. సీఎం జగన్ ఇచ్చిన హామీతో మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఒక్కసారిగా టీడీపీ అభ్యర్థి అమిలినేని శిబిరంలో గుబులు రేకెత్తింది. ఉమాతో పాటు ఆయన వర్గీయులు సైతం పార్టీ మారడంతో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఎలా ఉండబోతుందోననే ఆలోచనలో పడ్డారు.

టీడీపీ పరువు తీసిన పార్టీ నేతల పర్యటనలు..

కళ్యాణదుర్గంలో ఉనికి కోసం పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టిన టీడీపీ నేతలకు పార్టీ చేపట్టిన భవిష్యత్తు భరోసా బస్సుయాత్ర ఉన్న పరువును కూడా తీసేసింది. అప్పట్లో కుందుర్పి మండలంలో టీడీపీ నాయకులు బాహాబాహిలకు దిగడం, బస్సు యాత్రను అడ్డుకోవడం, ఒక వర్గంపై మరో వర్గం రాళ్లు రువ్వుకోవడం, పోలీసు స్టేషన్ల వరకు వెళ్లి కేసులు పెట్టుకోవడం వంటి వాటితో కళ్యాణదుర్గంలో టీడీపీకి ఉన్న పరువు కూడా పోయింది. అనంతరం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కళ్యాణదుర్గంలో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కూడా అట్టర్ ప్లాప్ అయ్యింది. అనంతరం నిజం గెలవాలి పేరిట నారా భువనేశ్వరి, శంఖారావం పేరుతో నారా లోకేష్.. ఇలా కుటుంబం మొత్తం కళ్యాణదుర్గంలో పర్యటించినా ఆ పార్టీవారినుంచే సరైన స్పందన లభించలేదు. టీడీపీ కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గంలో 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించింది. కంచుకోటను బద్దలు కొడుతూ ప్రతిపక్షాల చర్యలను తిప్పి కొడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తనదైన శైలిలో పార్టీ బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్తున్నారు.

ఇంటింటా ప్రచారం



గొంచిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

బ్రహ్మసముద్రం : మండలంలోని గొంచిరెడ్డిపల్లిలో వాల్మీకులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంగయ్యను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లి గోవిందు, వైస్ ఎంపీపీ బాదపల్లప్ప , మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, ఎంపీటీసీ నరసింహులు, చెన్నమల్ల , నరసింహ , కుల్లాయప్ప,రాజన్న , పరమేష్, భీంరాజు , ఓబుళేష్, భద్ర, జనార్ధన, మంజు, లింగమయ్య , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి పింఛన్ల పంపిణీ

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా వున్న గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 3నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ గౌరిదేవి తెలిపారు. అలాగే వలంటీర్ల వద్ద నున్న డివైజర్లు,సెల్‌ఫోన్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు అందించాలని ఆమె తెలిపారు.

పేదల తలరాత మార్చాలన్నదే లక్ష్యం



ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గం: పేదల తలరాత మార్చాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం స్థిరంగా కొనసాగాలంటే రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డులో స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పొరాళ్ల శివాతో కలిసి ప్రచారం చేశారు.

రాజకీయంగా ఎదుర్కొనే సత్తా వారికి లేదు..

ప్రజల్లో వైఎస్సార్‌సీపీకి ఆదరణ పెరుగుతోందని టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, బీజేపీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి ఓర్వలేకపోతున్నారని మెట్టు అన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేధావులు అని చెప్పుకునే ఆ ఇద్దరు రాజకీయంగా తనను ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. నాపై ఎన్ని విమర్శలు ఎన్నిచేసినా మే 13 తర్వాతే సమాధానం చెప్తానన్నారు.

గార్మెంట్స్ అభివృద్ధికి కృషి..

దక్షిణ భారత దేశంలో ప్రఖ్యాతిగాంచిన రాయదుర్గం జీన్స్ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. సీఎం వైఎస్ జగన్ సహకారంతో రాయదుర్గాన్ని రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే 25 వేల ఎకరాల్లో సోలార్ పరిశ్రమలు, రైతుకు బ్యాంబో ద్వారా ఆదాయం సమకూర్చే ఆలోచన చేస్తున్నామన్నారు. పాలు ఉత్పత్తి, పౌల్ట్రీ రంగానికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, చేనేత, జౌళి విభాగం జిల్లా అధ్యక్షులు నాగప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు శ్రీనివాసురెడ్డి, పైతోట సంజీవ, డిష్ గోవిందు, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, ఐనాపురం మంజు, షబ్బీర్, పొరాళ్ల గోవిందరాజులు, కోఆప్షన్ సభ్యుడు కడ్డీపుడి నజీర్, పార్టీ నాయకులు వరకూటి హంపారెడ్డి, వెంకటరెడ్డి, దేశాయి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, కురుబ సంఘం అధ్యక్షులు గురుమల రాజు, వార్డు ఇన్‌చార్జులు పవన్‌యాదవ్, గోల్డ్ ఇస్మాహిల్, బషీర్, అంపన్న, గోరంట్ల సత్తి, గంగాధర, నిజామ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్నివర్గాల సంక్షేమం



ఉరవకొండలోని ఇంద్రానగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి



దోసెలు వేసుకుంటున్న వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిన జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం పట్టణంలోని ఇంద్రానగర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ పట్టణ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్ 99 శాతం హామీలు అమలు చేసి, రికార్డు సృష్టించారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు.

‘కూటమి’ హామీలు నమ్మొద్దు..

మరోసారి కూటమి పేరుతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు మోసగించడానికి ముందుకొస్తున్నాయని, కూటమి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. ప్రచారంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చంద్రమ్మ, తిప్పయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, ఎంపీటీసీ అంగదాల గీత, అంగదాల ఆంజనేయులు, చేనేత విభాగం నేతలు గట్టు ఎర్రిస్వామి, చెంగలమహేష్, సాధుకుళ్ళాయప్ప, కాసుల ఆంజి, నిమ్మల వెంకటరమణ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, వన్నూర్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు కుట్రతోనే వలంటీర్ల సేవల నిలిపివేత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన కుట్రలతోనే వలంటీర్ల సేవలను ఎన్నికల కమిషన్ నిలిపివేసిందని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ‘సిటిజన్ ఫర్ డెమొక్రసీ’ సంస్థ ముసుగులో తన బినామీ అయిన నిమ్మగడ్డ ప్రసాద్ ద్వారా చంద్రబాబు ఈసీకి ఫిర్యాదు చేయించారని ఆరోపించారు. పేదలకు నిస్వార్థంగా సేవలు చేస్తున్న వలంటీర్ల సేవలను నిలుపుదల చేయించడం దుర్మార్గమన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటూ ఎక్కడా చిన్న అవినీతి అక్రమాలకు కూడా తావులేకుండా పారదర్శకంగా వలంటీర్లు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అలాంటి వారి సేవలు అడ్డుకున్న టీడీపీకీ పుట్టగతులు ఉండవని విమర్శించారు. చంద్రబాబు నిర్వాకంతో రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది పింఛన్‌దారులు అవస్థలు పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నాయకులు కూడా వలంటీర్ల సేవలను ప్రశంసిస్తుండడం చూసి టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని ఈసీ తన నిర్ణయాన్ని పున:పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

భక్తిశ్రద్ధలతో పునరుత్థాన ఆరాధన



కంబదూరు: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



రాయదుర్గంలో జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్‌లో ప్రార్థనలు



ఉరవకొండ సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

రాయదుర్గంటౌన్/ఉరవకొండ/కళ్యాణదుర్గం/కంబదూరు/ కూడేరు: పట్టణంలోని క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని క్రైస్ట్ చర్చి, సెయింట్ మేరి చర్చి, జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్, ఎస్ఆర్ జాన్ మెమోరియల్ బాపిస్టు చర్చి, ఎప్రాత, గిల్గాలు చర్చి, కింగ్ ఆఫ్ షాలెమ్ క్రైస్ట్ చర్చి, బ్రదరన్ అసెంబ్లీ, హోసన్న ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు ఈస్టర్ సందేశాన్ని వివరించారు. **ఉరవకొండ** మండల వ్యాప్తంగా ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రమీలా జోసఫ్ ఆధ్వర్యంలో ఈస్టర్ సందేశాన్ని వినిపించారు. కూడేరులోని కవనెంట్, బేతనీయ ప్రార్థన మందిరం, కలగళ్ల, ముద్దలాపురం, అరవకూరు, జల్లిపల్లి, కొర్ర కోడు, ఉదిరిపికొండతో పాటు మరికొన్ని గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **కళ్యాణదుర్గంలోని** పలు చర్చిలలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. ఆదివా రం పాస్టర్ డీఎస్ పాల్, సంఘ పెద్దలు చల్లా రాజశేఖర్, దేవ ప్రసాద్, భంగి పరిపూర్ణమ్మ, మన్నీల సుభాషిణి, ఏలీషా, డైరీ కుమార్, టీచర్ బద్దే నాయక్, లోకేష్, జోసెఫ్ కిశోర్, సునీల్ కుమార్, వినోద్, జ్ఞాన సుందర్, సతీష్, రాజ్‌కుమార్ తదితరులు ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలని, క్రీస్తు బోధనలను ఆచరించాలని తెలిపారు. **కంబదూరు** మండల కేంద్రంలోని సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిలో పాస్టర్ జేమ్స్, ములకనూరు బెరాక ప్రార్థన మందిరంలో పాస్టర్ ప్రభుదాసు, తిమ్మాపురం సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిలో పాస్టర్ ఎజ్రాల ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. సంఘపెద్దలు దినకర్, జాన్‌శాస్త్రి, ప్రభుదాసు, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ పాల్గొన్నారు.





కళ్యాణదుర్గంలోని సీఅండ్ ఐజీఎం చర్చి, కూడేరు బేతనీయ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలపై సమీక్ష



గ్రామపెద్దలతో మాట్లాడుతున్న ఈఓ రమేష్‌బాబు

కూడేరు: స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన కూడేరు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వరుడి రథోత్సవం నిర్వాహణపై ఆదివారం ఆలయ ధర్మకర్త కిష్టప్ప అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాబు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 17 నుంచి 26 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా ఆలయ పురోహితుడు శివశంకరశాస్త్రి నిర్ణయించారు. 23న రథోత్సవం నిర్వహించనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు. త్వరలోనే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అలివేలమ్మ, శ్రీనివాసులు, శంకరరెడ్డి, గ్రామ పెద్దలు తిమ్మారెడ్డి, ఓబుళప్ప, ప్రవీణ్ స్వామి, మల్లికార్జున, రమేష్, వెంకటయ్య , సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ఆలయ అభివృద్ధి పనులు

కూడేరు: మండల కేంద్రంలో ప్రఖ్యాతిగాంచిన స్వయంభు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి పుణ్య క్షేత్రం వద్ద ఆలయాభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. శివపార్వతులు భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరొందారు. తమ మొక్కులు తీరిన భక్తులు ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేనా సహాయం చేస్తుంటారు. ఇటీవల రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లికి చెందిన పెద్దారెడ్డి అనే భక్తుడు రూ. లక్ష విలువ చేసే రెండు ముత్యాల హారాలను శివపార్వతులకు బహూకరించారు. బళ్లారికి చెందిన బసన్న గౌడ్ అనే భక్తుడు సుమారు రూ.80 లక్షలు వ్యయంతో ఉత్తరం, దక్షణం వైపు గాలిగోపురాలు, ఆలయ ప్రహరి, భక్తులు కూర్చోవడానికి మంటపాలు నిర్మించేందుకు ముందుకొచ్చారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు గోపురాల నిర్మాణపు పనులకు తగు సలహా సూచనలు అందించాలని గోపురాల నిర్మాణ దాత బసన్న గౌడ్ కోరారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



ఇంటింటి ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ప్రణయ్‌రెడ్డి



ప్రణయ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గడేహోతూరు టీడీపీ సానుభూతిపరులు

ఉరవకొండ: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వెలిగొండలో ప్రజా సంకల్ప యాత్ర ఎన్నికల ప్రచార భేరి నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ వీరాంజనేయులు, గ్రామ నాయకులు ఓబన్న, చెన్నరాయుడు, నాగప్ప, లాలు, తిప్పయ్యరెడ్డి, పాలాక్షి, సిద్దప్ప, శివ స్వాగతం పలికారు. అనంతరం ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం రూ.1.80 కోట్లతో ఉరవకొండ నుంచి వెలిగొండకు రోడ్డు వేసినట్లు తెలిపారు. ఐదేళ్లలో వెలిగొండకు రూ.24 కోట్లు ప్రభుత్వం ఖర్చుపెట్టిందన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వ్యక్తి తాను 30 ఏళ్ల అనుభవం ఉందని పయ్యావుల కేశవ్ చెబుతుంటాడని, ఏనాడూ ప్రజల కష్టాలు పట్టించుకున్న పాపానపోలేదని ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఈసారి బైబై బాబు, బైబై కేశవ్ అని చెప్పడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు అశోక్, తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, సర్పంచ్‌లు యేగేంద్రరెడ్డి, సిద్ధు, ఖూద గవి ధనుంజయ, ఎర్రిస్వామిరెడ్డి, నింబగల్లు ఈశ్వర్, హనుమప్ప, మండల సమన్వయకర్త ఓబన్న, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, ఉపసర్పంచ్ వన్నప్ప, ఆమిద్యాల రాజేష్, రేణుమాకుపల్లి లింగన్న, వీరభద్రప్ప పాల్గొన్నారు.

గడేహోతూరులో టీడీపీకి ఎదురుదెబ్బ

వజ్రకరూరు: మండలంలోని గడేహోతూరులో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో గడేహోతూరుకు చెందిన టీడీపీ సానుభూతిపరులు పెద్దకుల్లాయప్ప, చిన్నకుల్లాయప్ప, యోగానంద, లింగారెడ్డి, కురుబ కుల్లాయప్ప, వన్నురుస్వామితోపాటు మరో 30 మంది పార్టీలో చేరారు. వారికి ప్రణయ్‌రెడ్డి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజాపాలనకు మెచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గడేహోతూరు సర్పంచు కె.సురేంద్ర, బీసీ సెల్ కార్యదర్శులు పరమేష్, అట్టిల హరి తదితరులు పాల్గొన్నారు.

భానుడి ప్రతాపానికి విలవిల



రాయదుర్గం ఆస్పత్రి వద్ద నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి

రాయదుర్గంటౌన్: భానుడి ప్రతాపానికి రాయదుర్గం ప్రజలు విలవిలలాడుతున్నారు. ఉష్ణోగ్రత గరిష్టంగా 39 నుంచి 40 డిగ్రీలు నమోదవుతుండంతో ప్రజలు మధ్యాహ్నం 12 గంటలయితే చాలు రోడ్లపై రావడం లేదు. వేడిగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరివుతున్నారు. కాలనీలు, వీధుల్లోనూ ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలు తాగుతున్నారు.

నయవంచకుడు నారాసురుడు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నయవంచకుడు, బడుగు, బలహీనవర్గాల ద్రోహి నారాసురుడు అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, జెడ్పీటీసీ మల్లికార్జునతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వలంటీర్లపై పగతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పేదలకు ద్రోహం తలపెట్టారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా సేవలందిస్తున్న వలంటీర్లపై ఆక్రోశాన్ని తీర్చుకోవడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయాల్లో భాగస్వామి అయిన మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ ప్రసాద్‌తో వలంటీర్ల పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి, తన వక్రబుద్ధి చాటుకున్నాడన్నారు. ఇన్నాళ్లు ఒక టోతేదీ వేకువ జామునే అందే పింఛన్ చంద్రబాబు నిర్వాకం వల్ల పంపిణీ తేదీ మారినట్లు తెలిపారు. కౌన్సిలర్లు పైతోట సం జీవ, పొరాళ్ల గోవిందరాజులు, ఐనాపురం మంజు, నాయకుడు పొరాళ్ల శివ పాల్గొన్నారు.